సాక్షి
రాజన్న సిరిసిల్ల

సోమవారం । 4 । డిసెంబర్ । 2023



రాజన్నకు పోటెత్తిన భక్తులు
వేములవాడ: రాజన్నను ఆదివారం 30 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ధర్మగుండంలో చన్నీటి స్నానాలు చేసి కార్తీకదీపాలు వెలిగించారు.



శ్రీకాంతాచారికి నివాళి
సిరిసిల్లటౌన్: తెలంగాణ మలి ఉద్యమకారుడు శ్రీకాంతాచారి వర్ధంతిని ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు.

గరిష్టం/కనిష్టం
31.0/22.0

వాతావరణం
ఆకాశం మేఘావృతమై ఉంటుంది. జిల్లాలో వర్షం కురిసే అవకాశం లేదు. గాలిలో తేమ అధికంగా ఉంటుంది. చలిగాలులు వీస్తాయి.

న్యూస్‌రీల్

ఇది ప్రజల విజయం
- ఆది శ్రీనివాస్, వేములవాడ ఎమ్మెల్యే



ఆది శ్రీనివాస్

వేములవాడ: ఇది ప్రజా గెలుపు, ప్రజలకే అంకితం చేస్తున్నాను అని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్పొరేట్ శక్తులు, డబ్బులు పంచి ప్రజలను మభ్యపెట్టి అడ్డదారుల్లో గెలిచేందుకు ప్రయత్నించిన వారిని తప్పించి ప్రజలు నాకు పట్టం కట్టారు. నాలుగుసార్లు ఓడిపోయినా ఇక్కడే ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన. కార్పొరేట్ శక్తులతో ఆర్థికంగా తట్టుకునే పరిస్థితి లేదన్న నా విన్నపాన్ని ప్రజలు మన్నించి అవకాశం కల్పించారన్నారు.

ప్రజాతీర్పును గౌరవిస్తాం
- చల్మెడ లక్ష్మీనర్సింహారావు, బీఆర్‌ఎస్ వేములవాడ అభ్యర్థి

వేములవాడ: ప్రజలిచ్చిన తీర్పును తప్పకుండా శిరసావహిస్తామని బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు పేర్కొన్నారు. ఆదివారం ఓట్ల లెక్కింపు పూర్తయిన అనంతరం 'సాక్షి'తో మాట్లాడారు. తక్కువ సమయంలో తనకు సహకరించిన పార్టీ శ్రేణులు, అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మంచి రోజులొచ్చాయి..
- సిరిసిల్ల కాంగ్రెస్ అభ్యర్థి మహేందర్‌రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

సిరిసిల్లటౌన్: బీఆర్‌ఎస్ అరాచక పాలన నుంచి బయటపడిన తెలంగాణకు ఇక కాంగ్రెస్ పాలనలో మంచిరోజులు వచ్చాయని ఆ పార్టీ సిరిసిల్ల అభ్యర్థి కే.కే. మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సిరిసిల్లలో ఆదివారం మీడియాతో మాట్లాడారు. పదిహేనేళ్లుగా సిరిసిల్ల సహజ వనరులను కేటీఆర్ అనుచరులు దోచుకుంటున్నారన్నారు. ఇక్కడి ఇసుక, భూమి, సహజ వనరులను కొల్లగొడుతున్న అరాచకశక్తుల ఆటకట్టిస్తామని హెచ్చరించారు. ఇన్నేళ్లుగా సీఎం తర్వాత సీఎంగా పరిగణించిన కేటీఆర్‌కు సిరిసిల్ల ప్రజలు తగిన గుణపాఠం నేర్పారన్నారు. తనకు 60వేల మంది ఓట్లేసి ఈప్రాంత అభివృద్ధిపై బాధ్యతను పెట్టారని, వారి ఆశయాన్ని నెరవేరుస్తానని ప్రకటించారు. కాంగ్రెస్ నాయకులు చొప్పదండి ప్రకాశ్, నాగుల సత్యనారాయణగౌడ్, ఆకునూరి బాలరాజు, గడ్డం నర్సయ్య, కణిమేని చక్రధర్‌రెడ్డి, వైద్య శివప్రసాద్, మ్యాన ప్రసాద్, కాముని వనిత, వెల్ముల స్వరూప, ఆడెపు చంద్రకళ, మడుపు శ్రీదేవి, కల్లూరి చందన, సామల దేవదాసు, గోలి వెంకటరమణ ఉన్నారు.

సిరిసిల్ల ప్రజలు బాధ్యత పెంచారు
- బీజేపీ అభ్యర్థి రాణిరుద్రమరెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న రాణిరుద్రమరెడ్డి

సిరిసిల్లటౌన్: తక్కువ సమయంలోనే తనను నమ్మి బాధ్యతను పెంచారని సిరిసిల్ల బీజేపీ అభ్యర్థి రాణి రుద్రమరెడ్డి పేర్కొన్నారు. సిరిసిల్ల నియోజకవర్గం కౌంటింగ్ సెంటర్‌లో ఆదివారం మీడియాతో మాట్లాడారు. పార్టీ తనపై విశ్వాసం ఉంచి సిరిసిల్ల అభ్యర్థిగా టిక్కెట్ ఇవ్వగా.. అతి తక్కువ సమయంలోనే ప్రజలు పార్టీని, తనను గౌరవించి ఓట్లు వేశారన్నారు. గతంలో 3 వేల ఓట్లు రాగా.. ఇప్పుడు సుమారు 19వేల ఓట్లను వచ్చాయన్నారు. సిరిసిల్ల ప్రజలకు తాను ఇచ్చిన హామీ మెగా పవర్‌లూమ్ క్లస్టర్‌ను కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయిస్తామన్నారు. నాయకులు క్రాంతి ఉన్నారు.

ప్రజా తీర్పే గీటురాయి
- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య



మాట్లాడుతున్న తోట ఆగయ్య

సిరిసిల్లటౌన్: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు గీటురాయిగా బీఆర్‌ఎస్ ముందుకు సాగుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. సిరిసిల్లలోని బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో ఆదివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. పదేళ్లుగా మంత్రి కేటీఆర్ సారథ్యంలో జిల్లా అన్ని విధాలా అభివృద్ధి చెందింద తెలిపారు. సిరిసిల్లలో బీఆర్‌ఎస్‌కు ఓట్లేసి కేటీఆర్‌ను గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు కొండూరి రవీందర్‌రావు, గూడూరి ప్రవీణ్, చిక్కాల రామారావు, చీటి నర్సింగరావు, జిందం చక్రపాణి, గుగులోతు రేణ, సత్తార్, అగ్గిరాములు తదితరులున్నారు.

హస్తం హవా

ఉమ్మడి జిల్లాలో 8 కాంగ్రెస్.. 5 బీఆర్‌ఎస్ కైవసం

- 2004 ఫలితాలు పునరావృతం
- జగిత్యాలలో తీవ్ర పోటీ ఇచ్చిన జీవన్‌రెడ్డి
- ఎంపీలు అరవింద్, సంజయ్‌కు పరాజయం
- 19 ఏళ్లలో తొలిసారి ఓడిన ఈటల
- రికార్డులు కోల్పోయిన కొప్పుల, రాజేందర్



వేములవాడ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆది శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న అభిమానులు



పోస్టల్ బ్యాలెట్స్ లెక్కిస్తున్న సిబ్బంది



కౌంటింగ్ కేంద్రం వద్ద అభ్యర్థులు, ఏజెంట్లు



కౌంటింగ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

సాక్షిప్రతినిధి, కరీంనగర్: ఉమ్మడి కరీంనగర్ జిల్లా అసెంబ్లీ ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి ఊపిరిపోశాయి. గత 20 ఏళ్లలో ఏనాడూ చూడని స్పష్టమైన సీట్లు రావడం గమనార్హం. 2004లో వైఎస్.రాజశేఖరరెడ్డి హయాంలో టీఆర్‌ఎస్–సీపీఐ పొత్తులతో కాంగ్రెస్ కూటమి 10 సీట్లు(కాంగ్రెస్ 5, టీఆర్‌ఎస్ 4, సీపీఐ 1) సాధించింది. ఇప్పుడు 8 స్థానాల్లో విజయకేతనం ఎగరేసి కాంగ్రెస్–సీపీఐ కూటమి సత్తాచాటుకుంది. ప్రధానంగా పెద్దపల్లి జిల్లాలో పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాలను కైవసం చేసుకుని క్లీన్‌స్వీప్ చేసింది. ఇక పారుగునే ఉన్న ధర్మపురితోపాటు వేములవాడ, చొప్పదండి, మానకొండూరు, హుస్నాబాద్‌నూ కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుంది. 2018 ఎన్నికల్లో 12 స్థానాలు గెలిచిన బీఆర్‌ఎస్ ఈ ఎన్నికల్లో సిరిసిల్ల, జగిత్యాల, కోరుట్ల, కరీంనగర్, హుజూరాబాద్‌తో కలిపి ఐదో స్థానాలకు పరిమితమైంది. ఇక హుజూరాబాద్, కరీంనగర్, కోరుట్లలో బీజేపీ పెట్టుకున్న ఆశలు గల్లంతయ్యాయి.

బండి.. గంగుల నువ్వా–నేనా..

కరీంనగర్‌లో విజయం చివరి వరకు దోబూచులాడింది. చివరి రౌండ్ వరకు సాగిన ఉత్కంఠ పోరులో తొలుత స్వల్ప ఓట్లతో గంగుల కమలాకర్ విజయం సాధించారు. దీనిపై బండి సంజయ్ అభ్యంతరం తెలుపుతూ కౌంటింగ్ కేంద్రం వద్దకొచ్చారు. పోలింగ్ బూత్ 43, 289లలో ఓట్ల లెక్కింపు చేపట్టలేదని ఆరోపించారు. సంజయ్ వినతిని పరిగణనలోకి తీసుకున్న రేకుర్తిలోని లయోల బీఈడీ కాలేజీ రూమ్‌నంబర్ 3లోని 594 ఓట్లు, రాంపూర్‌లోని విద్యార్థి హైస్కూల్‌లోని పోలింగ్ బూత్‌లలోని 697 ఓట్లను లెక్కించారు. చివరికి 3,163 ఓట్ల మెజారిటీతో గంగుల విజయం సాధించడంతో ఉత్కంఠకు తెరపడింది.

- ఇక కాంగ్రెస్ అభ్యర్థులు మానకొండూరు–కవ్వంపల్లి సత్యనారాయణ విజయం సాధించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై ఏ దశలోనూ వెనకబడలేదు.
- చొప్పదండి– మేడిపల్లి సత్యం కూడా ప్రతీ రౌండ్‌లోనూ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌పై ఆధిపత్యం చూపించారు.
- హుజూరాబాద్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి– పాడి కౌశిక్‌రెడ్డి తమ ప్రత్యర్థులపై ఆది నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, కాంగ్రెస్ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌పై స్పష్టమైన ఆధిపత్యంతో గెలిచారు.
- పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మంథని–శ్రీధర్‌బాబు, రామగుండం– మక్కాన్ సింగ్, పెద్దపల్లి– విజయరమణారావు నియోజకవర్గాల్లో విజయం సాధించడంతో క్లీన్‌స్వీప్ చేసింది. ఇందులో ఠాకూర్ మక్కాన్‌సింగ్ మూడోసారి పోటీ చేయడం, రామగుండంలో కాంగ్రెస్‌కు వచ్చిన అనూహ్య ఆదరణ, స్థానికంగా సానుభూతి పనిచేశాయి.
- సిరిసిల్లలో కేటీఆర్(బీఆర్‌ఎస్) సునాయస విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. తన చిరకాల ప్రత్యర్థి కేకే మహేందర్‌రెడ్డిని ఐదోసారి ఓడించారు. 2009 నుంచి వీరిద్దరూ పోటీ పడటం ఐదోసారి కావడం విశేషం. కాంగ్రెస్ హవా, సానుభూతి పనిచేయలేదు.
- వేములవాడలో ఊహించినట్లుగానే ఆది శ్రీనివాస్(కాంగ్రెస్) విజయం సాధించారు. ఆయన అసెంబ్లీకి పోటీ పడటం వరుసగా ఐదోసారి. గతంలో సిట్టింగ్ ఎమ్మెల్యే రమేశ్ బాబు పౌరసత్వం విషయంలో న్యాయపరంగా పోరాడినా ఫలించలేదు. ఎట్టకేలకు ప్రజల దీవెనతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. వేములవాడ ఆలయ చైర్మన్‌గా పనిచేసిన వారు ఎమ్మెల్యేగా గెలవరంటూ దశాబ్దాలుగా సాగుతున్న సంప్రదాయానికి తెరదించారు. సమీప బీఆర్‌ఎస్ అభ్యర్థి చెలిమెడ లక్ష్మీనరసింహారావు, బీజేపీ అభ్యర్థి వికాస్‌రావులపై స్పష్టమైన మెజారిటీ సాధించారు.
- జగిత్యాలలో తొలుత జీవన్‌రెడ్డి పది రౌండ్ల వరకు ఆధిపత్యం కనిపించినా.. తర్వాత పుంజుకున్న సంజయ్ విజయం సాధించారు. కోరుట్లలో బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ కె.సంజయ్ అనూహ్యంగా గెలిచారు. సమీప ప్రత్యర్థి ఎంపీ ధర్మపురి అరవింద్‌ను ఢీకొట్టగలరా? అన్న ప్రచారం జరిగింది. ఎగ్జిట్‌పోల్స్ కూడా అరవింద్‌కే మొగ్గచూపాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకు ఉన్న పేరు, అనుభవం సంజయ్ గెలుపులో కీలకపాత్ర పోషించాయి. ధర్మపురిలో కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తన చిరకాల ప్రత్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్‌పై విజయం సాధించారు. 2009 నుంచి వీరిద్దరూ తలపడటం ఇది ఐదోసారి కావడం గమనార్హం. కాంగ్రెస్ హవా, లక్ష్మణ్‌పై సానుభూతి, అధికార పార్టీపై వ్యతిరేకత కలిసివచ్చాయి.



ఈవీఎంలలో ఓట్లను పరిశీలిస్తున్న ఏజెంట్లు

విశేషాలు..

- కరీంనగర్ నుంచి ఎంపీ బండి సంజయ్, కోరుట్ల నుంచి ఎంపీ అరవింద్ బీఆర్‌ఎస్ అభ్యర్థుల చేతిలో పరాజయం పాలయ్యారు. వీరిద్దరూ బీజేపీ అగ్రనేతలుగా వెలుగొంది, పార్టీ ఆదేశాలతో అసెంబ్లీ బరిలో దిగారు.
- హుజూరాబాద్ నుంచి పోటీచేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ విజయం సాధించగా, జగిత్యాల నుంచి పోటీ చేసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఓడిపోయారు.
- రాష్ట్రంలో వరుసగా ఏడుసార్లు గెలిచి సరికొత్త రికార్డు సృష్టించిన మాజీ మంత్రి ఈటల రాజేందర్ ఎనిమిదోసారి పోటీలో ఓడారు. ఈసారి గెలిస్తే అత్యధికసార్లు శాసనసభకు ఎన్నికైన ఎమ్మెల్యేగా మరో కొత్త రికార్డు సృష్టించేవారు. ఆయన పోటీచేసిన హుజూరాబాద్, గజ్వేల్‌లో రెండుచోట్ల ఓటమి పాలయ్యారు.
- ఇప్పటి వరకు ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఐదుసార్లు గెలిచిన మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరో దఫా పోటీలో తొలిసారి ఓడిపోయారు. ఈయన గెలిచి ఉంటే ఈటల రాజేందర్ ఏడుసార్లు ఎమ్మెల్యే రికార్డు సమం అయ్యేది.

ఉమ్మడి జిల్లాలో ఫలితాలు ఇలా..

కరీంనగర్: గంగుల కమలాకర్ (బీఆర్‌ఎస్), ఓట్లు: 92,179, మెజారిటీ 3,163, రెండోస్థానం: బండి సంజయ్ కుమార్ (బీజేపీ), ఓట్లు: 89,016, మూడో స్థానం: పురమల్ల శ్రీనివాస్ (కాంగ్రెస్) ఓట్లు: 40,057

పెద్దపల్లి: విజయరమణరావు (కాంగ్రెస్), ఓట్లు: 1,18, 888, మెజారిటీ: 55,108, రెండో స్థానం: దాసరి మనోహర్‌రెడ్డి(బీఆర్‌ఎస్) ఓట్లు: 63,780, మూడో స్థానం:దాసరి ఉష (బీఎస్పీ), ఓట్లు 10,315

రామగుండం:రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ (కాంగ్రెస్), ఓట్లు: 92,227, మెజారిటీ: 56,794, రెండోస్థానం: కోరుకంటి చందర్ (బీఆర్‌ఎస్), ఓట్లు: 35,433, మూడోస్థానం: కె.సంధ్యారాణి(బీజేపీ), ఓట్లు: 12,966

మంథని: దుద్దిళ్ల శ్రీధర్ బాబు (కాంగ్రెస్), ఓట్లు: 1,03,822 మెజారిటీ: 31,380, రెండో స్థానం: పుట్ట మధు (బీఆర్‌ఎస్), ఓట్లు: 72,442, మూడో స్థానం: సునీల్ రెడ్డి (బీజేపీ), ఓట్లు: 5,779

మానకొండూరు: సత్యనారాయణ(కాంగ్రెస్) పొందిన ఓట్లు: 96,773 మెజారిటీ : 32,365, రెండో స్థానం: రసమయి బాలకిషన్(బీఆర్‌ఎస్), ఓట్లు: 64,408, మూడో స్థానం : ఆరెపల్లి మోహన్ (బీజేపీ) ఓట్లు: 14,879

చొప్పదండి: మేడిపల్లి సత్యం(కాంగ్రెస్) ఓట్లు : 90,395, మెజారిటీ: 37,439, రెండో స్థానం : సుంకే రవిశంకర్(బీఆర్‌ఎస్) ఓట్లు : 52,956, మూడో స్థానం : బొడిగె శోభ గాలన్న (బీజేపీ) ఓట్లు : 26,669

హుజూరాబాద్: పాడి కౌశిక్ రెడ్డి (బీఆర్‌ఎస్) ఓట్లు : 80,333 , మెజార్టీ: 16,873, రెండోస్థానం: ఈటల రాజేందర్ (బీజేపీ), ఓట్లు : 63,460, మూడో స్థానం : ఒడితల ప్రణవ్ (కాంగ్రెస్) ఓట్లు :53,164

హుస్నాబాద్: పొన్నం ప్రభాకర్(కాంగ్రెస్), ఓట్లు: 1,00,955 , మెజార్టీ:19,344, రెండో స్థానం: ఒడితల సతీశ్‌కుమార్, ఓట్లు: 81,611, మూడో స్థానం: బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఓట్లు: 8338

సిరిసిల్ల: కేటీఆర్(బీఆర్‌ఎస్), ఓట్లు: 89,244, మెజారిటీ: 29,687, రెండో స్థానం: మహేందర్ రెడ్డి (కాంగ్రెస్), ఓట్లు: 59,557, మూడో స్థానం: రాణిరుద్రమారెడ్డి(బీజేపీ) 18,328.

వేములవాడ: ఆది శ్రీనివాస్ (కాంగ్రెస్) ఓట్లు: 71451.మెజారిటీ: 14,581, రెండో స్థానం: చెలిమెడ లక్ష్మీనర్సింహారావు (బీఆర్‌ఎస్). ఓట్లు: 56,870, మూడో స్థానం: చెన్నమనేని వికాస్‌రావు (బీజేపీ), ఓట్లు: 29,710.

జగిత్యాల: సంజయ్‌కుమార్ (బీఆర్‌ఎస్), ఓట్లు: 70,243, మెజారిటీ: 15822, రెండో స్థానం : టి.జీవన్‌రెడ్డి (కాంగ్రెస్), ఓట్లు : 54,421, మూడోస్థానం : బోగ శ్రావణి (బీజేపీ), ఓట్లు : 42,138

కోరుట్ల: సంజయ్ (బీఆర్‌ఎస్), ఓట్లు : 72,115, మెజారిటీ: 10,305, రెండోస్థానం: ధర్మపురి అర్వింద్ (బీజేపీ), ఓట్లు : 61,810, మూడో స్థానం : జువ్వాడి నర్సింగారావు (కాంగ్రెస్), ఓట్లు : 39,647

ధర్మపురి: అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ (కాంగ్రెస్), ఓట్లు: 91,393, మెజారిటీ: 22,039, రెండో స్థానం: కొప్పుల ఈశ్వర్ (బీఆర్‌ఎస్), ఓట్లు: 69,354, మూడో స్థానం : ఎస్.కుమార్ (బీజేపీ), ఓట్లు: 7,345



ఈవీఎంలను తీసుకెళ్తున్న సిబ్బంది



ఈవీఎం మిషన్‌ను పరిశీలిస్తున్న అబ్జర్వర్ జగదీశ్ సోనేకర్



మీడియా సెంటర్ వద్ద కోలాహలం



ఈవీఎంలను భద్రపరుస్తున్న సిబ్బంది



కౌంటింగ్ కేంద్రం వద్ద బందోబస్తు

ఆది నుంచి ఆధిక్యమే

- వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ ఘన విజయం
- అన్ని రౌండ్లలో హస్తం హవా



సంబరాలలో ఆది శ్రీనివాస్ సతీమణి, మహిళా నాయకులు



వేములవాడ ఎమ్మెల్యేగా గెలిచినట్లు సర్టిఫికెట్ తీసుకుంటున్న ఆది శ్రీనివాస్

వేములవాడ: హోరాహోరీగా సాగిన వేములవాడ అసెంబ్లీ స్థానం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ ఘనవిజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి బీఆర్‌ఎస్‌కు చెందిన చల్మెడ లక్ష్మినర్సింహారావుపై 14,581 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. నియోజకవర్గంలో మొత్తం 19 రౌండ్ల లెక్కింపు సాగగా, మొదటి రౌండ్ నుంచి హస్తం హవా కొనసాగింది. ప్రతీ రౌండ్‌లోని ఆది శ్రీనివాస్ ఆధిక్యం కొనసాగించారు.

ఆది రాజకీయ నేపథ్యం

రుద్రంగికి చెందిన ఆది శ్రీనివాస్ 15–09–1966 జన్మించారు. విద్యార్థి నాయకుడిగా 1985–1986 నిజామాబాద్‌లో ఐటీఐ విద్యార్థి సంఘం కార్యదర్శిగా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ రుద్రంగి గ్రామ ప్రధాన కార్యదర్శిగా 1987–1991 వరకు పనిచేశారు. 1991 నుంచి 1995 వరకు జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా పనిచేశారు. 29 సంవత్సరాల వయస్సులో 1995లో జిల్లాపరిషత్ సభ్యుడిగా పనిచేశారు. 1997లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుగా పనిచేశారు. 1997 నుంచి 2000 వరకు కరీంనగర్ జిల్లా పరిషత్‌లో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ విధులు నిర్వహించారు. 2001 నుంచి 2005 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్‌ప్రెసిడెంట్, అధికారిక కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా, 2001–2003 ఎంపీటీసీగా గెలిచి 2003 నుంచి 2006 వరకు ఎంపీపీగా పనిచేశారు. 2005 నుంచి 2007 వరకు, 2007–2009 రాజన్న ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా, 2009 సాధారణ ఎన్నికలు, 2010 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేశారు. 2014 ఎమ్మెల్యే బీజేపీ నుంచి 2018లో కాంగ్రెస్ నుంచి పోటీచేసి ఓడిపోయారు. ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేస్తూ వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచి ఎమ్మెల్యేగా గెలిచారు.

కాంగ్రెస్ విజయోత్సవం

వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ గెలుపొందడంతో పట్టణంలోని సాయినగర్‌లోని తన నివాసానికి చేరుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు ఆయన సతీమణి ఆది వనజకు శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు పంపిణీ చేశారు.

జోరు తగ్గిన కారు

- కేటీఆర్‌కు 29,687 ఓట్ల మెజార్టీ
- కాంగ్రెస్ అభ్యర్థి కె.కె.మహేందర్‌రెడ్డిపై విజయం
- ఒక్క రౌండ్ మినహా అన్ని రౌండ్లలోనూ కేటీఆర్ ఆధిక్యం



కేటీఆర్

సిరిసిల్ల: ఉత్కంఠ భరితంగా జరిగిన శాసనసభ ఎన్నికల ఫలితాలు ఆదివారం వెల్లడయ్యాయి. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల ఎన్నికల ఓట్ల లెక్కింపు తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి బాలికల గురుకుల పాఠశాలలో జరిగాయి. సిరిసిల్లలో 21 మంది అభ్యర్థులు పోటీ చేయగా.. సిట్టింగ్ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి కె.తారక రామారావు విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి కె.కె.మహేందర్‌రెడ్డిపై 29,887 ఓట్ల మెజార్టీతో గెలిచారు. 2018 ఎన్నికల్లో ఇదే కె.కె.మహేందర్‌రెడ్డిపై 89,009 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈసారి హస్తం హవా కొనసాగడంతో కారు జోరుకు బ్రేకులు పడి మెజార్టీ తగ్గింది. మూడోస్థానంలో బీజేపీ అభ్యర్థి రాణీరుద్రమరెడ్డి నిలిచారు. 2018లో బీజేపీ అభ్యర్థి మల్లుగారి నర్సాగౌడ్ కేవలం 3,243 ఓట్లు సాధించగా.. ఈసారి రాణిరుద్రమరెడ్డి 18,328 ఓట్లు సాధించి మూడోస్థానంలో నిలవడం విశేషం. బీఎస్పీ అభ్యర్థి పిట్టల భూమేశ్ 7,585 ఓట్లు సాధించి నాలుగో స్థానంలో ఉన్నారు. గత 2018 ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థిగా పోటీచేసిన ఆవునూరి రమాకాంత్‌రావు కేవలం 3,245 ఓట్లు సాధించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు మినహా మిగతా 17 మంది అభ్యర్థులు పెద్దగా ఓట్లు సాధించలేదు.

అన్ని రౌండ్లలోనూ కారుదే హవా

ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించగా.. హస్తం గుర్తుకు ఎక్కువగా రాగా.. కారుకు రెండో స్థానం దక్కింది. పోస్టల్ బ్యాలెట్లలో కేటీఆర్‌కు 483 ఓట్లు రాగా, కె.కె.మహేందర్‌రెడ్డికి 641 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి రాణిరుద్రమరెడ్డికి 144 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి పిట్టల భూమేశ్‌కు 62 ఓట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థి లగిశెట్టి శ్రీనివాస్‌కు 32, మరో ఇండిపెండెంట్ కొండ రవికాంత్‌కు 24 ఓట్లు వచ్చాయి. ఈవీఎంలను తెరిచి ఓట్ల లెక్కింపు ప్రారంభించగా మొదటి రౌండ్‌లో కేటీఆర్‌కు 3,206 ఓట్లు రాగా, కె.కె.మహేందర్‌రెడ్డికి 3,002 ఓట్లు వచ్చాయి. రాణిరుద్రమరెడ్డికి 449, పిట్టల భూమేశ్‌కు 711 ఓట్లు వచ్చాయి. మొదటి రౌండ్‌లో కేవలం 204 ఓట్ల మెజార్టీ సాధించిన కేటీఆర్ మిగతా అన్ని రౌండ్లలోనూ ఆధిక్యం పొందారు. ఒక్క 18వ రౌండ్‌లో మాత్రం 550 ఓట్ల ఆధిక్యాన్ని కె.కె.మహేందర్‌రెడ్డి సాధించారు. ఇలా 21 రౌండ్లలో సాగిన ఓట్లు లెక్కింపులో కేటీఆర్ 20 రౌండ్లలో ఆధిపత్యాన్ని కొనసాగించారు. అంతిమంగా 29,687 ఓట్ల మెజార్టీలో కేటీఆర్ విజయం సాధించారు.



ఎన్నికల అధికారుల నుంచి ధ్రువీకరణపత్రాన్ని అందుకుంటున్న బీఆర్‌ఎస్ నాయకులు

కౌంటింగ్ కేంద్రానికి అభ్యర్థులు

ఓట్ల లెక్కింపు కేంద్రానికి కాంగ్రెస్ అభ్యర్థి కె.కె.మహేందర్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి రాణిరుద్రమరెడ్డి, బీఎస్పీ అభ్యర్థి పిట్టల భూమేశ్‌లతోపాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం వచ్చారు. ఉదయం 8 గంటలకే చేరుకుని పోస్టల్ బ్యాలెట్ నుంచి ఓట్ల లెక్కింపును పరిశీలించారు. అన్ని రౌండ్లలోనూ బీఆర్‌ఎస్ ఆధిపత్యం పెరగడంతో మధ్యాహ్నం వరకు ప్రధాన పార్టీల అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోయారు. బీఆర్‌ఎస్ పక్షాన ఆ పార్టీ సీనియర్ నాయకులు కౌంటింగ్ ఏజెంట్లుగా కూర్చుని ఓట్లను లెక్కించారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో కౌంటింగ్ ఏజెంట్లకు ఇరుకైన సందిని ఏర్పాటు చేయడంతో వారు ఇబ్బందులు పడ్డారు. 14 టేబుళ్ల వద్ద ఆయా పార్టీల కౌంటింగ్ ఏజెంట్లు కూర్చోడానికి కాదు కదా.. కనీసం నిల్చోడానికి స్థలం లేక ఒకరిపై ఒకరు నిల్చున్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై అన్ని పక్షాల ఏజెంట్లు అసహనం వ్యక్తం చేశారు.

ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్న బీఆర్‌ఎస్ నాయకులు

సిరిసిల్ల ఎమ్మెల్యేగా కె.తారక రామారావు విజయం సాధించినట్లుగా ఎన్నికల పరిశీలకులు డాక్టర్ జగదీశ్ సోన్‌కర్, రిటర్నింగ్ అధికారి ఎస్.ఆనంద్‌కుమార్ చేతుల మీదుగా ధ్రువీకరణపత్రాన్ని బీఆర్‌ఎస్ నాయకులు చీటి నర్సింగరావు, జిందం చక్రపాణి, కుంబాల మల్లారెడ్డి, బొల్లి రామ్మోహన్, అందె సుభాష్, గజభీంకార్ రాజన్న, అగ్గి రాములు, బమ్మాన రవి అందుకున్నారు.

కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత

బద్దెనపల్లిలోని ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. బద్దెనపల్లి స్టేజీ వద్దనే సాయుధ పోలీసులతో రక్షణ కల్పించి పాస్ ఉంటేనే అనుమతించారు. రెండో చెక్‌పోస్టు వద్ద వాహనాలను పార్క్ చేయించారు. మూడో చెక్‌పోస్ట్ వద్ద నిశితంగా తనిఖీలు చేసి సెల్‌ఫోన్లను అనుమతించకుండా కట్టడి చేశారు. మూడంచెల భద్రత మధ్య ఓట్ల లెక్కింపు కొనసాగింది. సిరిసిల్ల, వేములవాడ కౌంటింగ్ కేంద్రాలను కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు ఎస్.ఖీమ్యానాయక్, బి.గౌతమ్‌రెడ్డి పరిశీలించారు. భద్రత ఏర్పాట్లను అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు ఉదయ్‌రెడ్డి, నాగేంద్రచారి తదితరులు పర్యవేక్షించారు.

క్లుప్తంగా

చొప్పదండి ఎమ్మెల్యేగా సిరిసిల్ల జిల్లా వాసి

- ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన మేడిపల్లి సత్యం విజయం



మేడిపల్లి సత్యం, ఎమ్మెల్యే

బోయినపల్లి(చొప్పదండి): కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యేగా సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన మేడిపల్లి సత్యం విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన సత్యం సుంకె రవిశంకర్‌పై 36,910 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మేడిపల్లి సత్యం 2014లో టీడీపీ అభ్యర్థిగా, 2018లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. రెండు సార్లు ఓడిపోయినప్పటికీ గత పదేళ్లుగా చొప్పదండి నియోజకవర్గంలో చురుకుగా కార్యకలాపాలు నిర్వహించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

గోవిందరావుపేటతండాలో దొంగతనం

కోనరావుపేట(వేములవాడ): మండలంలోని గోవిందరావుపేటతండాకు చెందిన లౌడ్యా తేజ్ కిరాణాషాపులో ఆదివారం తెల్లవారుజామున దొంగతనం జరిగింది. గోవిందరావుపేటకు వెళ్లే దారిలో ప్రధాన రహదారిపై కిరాణాషాపు నిర్వహించుకుంటున్న తేజ్ శనివారం రాత్రి తాళం వేసి వెళ్లాడు. ఆదివారం ఉదయం చూసేసరికి తాళాలు పగులగొట్టి ఉండడంతో పరిశీలించారు. దుకాణంలో ఉన్న రూ.3,500 నగదు, రూ.1500 విలువైన సిగరెట్ ప్యాకెట్లు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఈ విషయమై కోనరావుపేట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

బోయినపల్లిలో హస్తం హవా

బోయినపల్లి(చొప్పదండి): అసెంబ్లీ ఎన్నికల్లో బోయినపల్లి మండలంలో చొప్పదండి కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యంకు 4,640 ఓట్ల మెజార్టీ లభించింది. మండలంలో మొత్తం 30,273 ఓట్లున్నాయి. 24,061 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థికి 12,101, బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు 7,461, బీజేపీ అభ్యర్థి బొడిగె శోభకు 2,010 ఓట్లు వచ్చాయి.

కేసీఆర్ అత్తగారి గ్రామంలో కాంగ్రెస్ లీడ్

కేసీఆర్ అత్తగారి గ్రామం కొదురుపాకలో కాంగ్రెస్‌కు 779 ఓట్ల మెజార్టీ వచ్చింది. సత్యంకు 1,323, బీఆర్ఎస్ అభ్యర్థికి 544, బీజేపీ అభ్యర్థికి 118 ఓట్లు వచ్చాయి. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అత్తగారి గ్రామం కోరెంలో బీఆర్ఎస్‌కు 595, కాంగ్రెస్‌కు 530, బీజేపీకి 40 ఓట్లు వచ్చాయి.

క్షుణ్ణంగా తనిఖీ



కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్తున్న వారిని తనిఖీ చేస్తున్న పోలీసులు

తంగళ్లపల్లి(సిరిసిల్ల):సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేశారు. మూడంచల రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసి కౌంటింగ్ కేంద్రాలకు వచ్చే వారిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కౌంటింగ్ పాసులు, ఏజెంట్ పాసులు ఉన్నవారినే లోపలికి అనుమతించారు. సెల్‌ఫోన్లను లోపలికి అనుమతించకపోవడంతో కొందరు ఏజెంట్లు ఇబ్బందులుపడ్డారు. సెల్‌ఫోన్లను వేరే వాళ్లకి అప్పగించి ఆ తరువాత లోపలికి వెళ్లాల్సి వచ్చింది. పోలీసులు ఏర్పాటు చేసిన పటిష్టమైన భద్రతతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదు.

ఈవీఎంల్లో లెక్కలు.. నేతలకు చుక్కలు

- సిరిసిల్లలో ఇదీ ఓట్ల లెక్క.. చూసుకోండి పక్కా..
- వస్‌పల్లి నుంచి నర్సింహులపల్లె వరకు..
- 114 గ్రామాల్లో.. 287 పోలింగ్ స్టేషన్లలో..
- 14 టేబుళ్లు.. 21 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తి



కేకే మహేందర్‌రెడ్డి



రాణిరుద్రమరెడ్డి



ఏజెంట్ల ముందు ఈవీఎం కౌంటింగ్ చేస్తున్న అధికారులు

సిరిసిల్ల: ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులను ప్రసన్నం చేసుకోడానికి స్థానిక నేతలు పడే ఆరాటం అంతా ఇంతా కాదు. అన్నా.. మా ఊర్లో మంచి మెజార్టీ ఇచ్చాం.. కానీ నా పక్క ఊర్లోనే మనకు ఓట్లు రాలేదే.. అందుకే మెజార్టీ తగ్గింది.. అన్నా అది కాదే.. మేం మాత్రం మస్త్ కష్టపడ్డాం.. కానీ మహిళా సంఘాలోళ్లు మోసం చేసింన్రు.. అందుకే ఓడిపోయాం.. లేకుంటే గెలుపు మనదే అంటూ ఎన్నికల ఫలితాలపై ఎవరికి వారు ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు ఫలితాలపై సంజాయిషీలిస్తుంటారు. కానీ పోలింగ్ స్టేషన్‌వారీగా.. గ్రామాలవారీగా ఏ ఊర్లో ఎన్ని ఓట్లు ఎవరికి పడ్డాయో ఈవీఎం(ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్)లు ఆదివారం పక్కాగా వెల్లడించాయి. దీంతో లెక్కలు వేసుకోవడం స్థానిక నేతల వంతవుతుంది. ఆయా పార్టీల అభ్యర్థులకు ఆయా గ్రామాల్లో వచ్చిన ఓట్ల ఆధారంగానే స్థానిక నేతల పలుకుబడి అభ్యర్థుల వద్ద నిలుస్తుంది. సిరిసిల్ల నియోజకవర్గంలో అభ్యర్థులు సాధించిన ఓట్ల లెక్కలపై కథనమిది.

ఉదయం 8 గంటలకు..

సిరిసిల్ల నియోజకవర్గంలోని ఓట్లను 14 టేబుళ్లపై 21 రౌండ్లలో లెక్కించారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఆదివారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపును ప్రారంభించారు. తొలుత పోస్టల్ బ్యాలెట్లు లెక్కించారు. నాలుగు టేబుళ్లపై 1,550 పోస్టల్ బ్యాలెట్ ఓట్లను మ్యాన్యువల్‌గా లెక్కించారు. ఈ లెక్కలు సాగుతుండగానే.. ఈవీఎంల్లోని ఓట్ల లెక్కింపును ప్రారంభించారు. ప్రతి ఏడు సెకన్లకు ఒక్కటి చొప్పున బ్యాలెట్ లెక్కలను ఈవీఎంలు వెల్లడించాయి. వాటిని నమోదు చేసుకుంటూ.. మరో ఈవీఎంలను ఓపెన్ చేసి ఓట్లను లెక్కించారు.

వస్‌పల్లితో మొదలు..

సిరిసిల్ల నియోజకవర్గంలో ఓట్ల లెక్కింపు వీర్నపల్లి మండలం వస్‌పల్లి పోలింగ్ స్టేషన్‌తో మొదలైంది. చివర్లో తంగళ్లపల్లి మండలం నర్సింహులపల్లెతో ముగిసింది. 21 రౌండ్లలో సిరిసిల్ల నియోజకవర్గంలోని 287 పోలింగ్ స్టేషన్ల ఓట్లను లెక్కించారు.

ఈ లెక్కల ప్రకారం రౌండ్ల వారీగా..

- మొదటి రౌండ్.

వీర్నపల్లి మండలం వస్‌పల్లి, శాంతినగర్, గర్జనపల్లి, బంగితండా, మద్దిమల్ల, వీర్నపల్లి, కంచర్ల, అడవి పదిర, లాల్ సింగ్‌తండా, బాబాయి చెరువు తండా, బావ్‌సింగ్‌తండా(బీఆర్ఎస్:3,206), (కాంగ్రెస్:3,002), (బీజేపీ:449).

- రెండో రౌండ్.

రంగంపేట, ఎర్రగడ్డతండా, అల్మాస్‌పూర్, అక్కపల్లి, దుమాల, రాజన్నపేట, రాచర్ల గొల్లపల్లి(బీఆర్ఎస్:3,547, (కాంగ్రెస్:2,190), (బీజేపీ:1,285).

- మూడో రౌండ్.

రాచర్ల బొప్పాపూర్, గొల్లపల్లి, తిమ్మాపూర్, గుండారం, గజసింగవరం(బీఆర్ఎస్:3,446), (కాంగ్రెస్:2,386), (బీజేపీ:1,029).

- నాలుగో రౌండ్.

గోరంటాల, గజసింగవరం, నాగంపేట, దమ్మన్నపేట, ముస్తాఫానగర్, లక్ష్మీపూర్, నర్మాల, దేశాయిపేట, గంభీరావుపేట(బీఆర్ఎస్:4,026), (కాంగ్రెస్:2,898), (బీజేపీ:847).

- ఐదో రౌండ్.

గంభీరావుపేట, దోసలగూడెం, సముద్రలింగాపూర్, కోరుట్లపేట, సింగారం(బీఆర్ఎస్:4,105), (కాంగ్రెస్:2,525), (బీజేపీ:1,149).

- ఆరో రౌండ్.

ఎల్లారెడ్డిపేట, నారాయణపూర్, కిషన్‌దాస్‌పేట, రాగట్లపల్లి, పదిర, హరిదాస్‌నగర్(బీఆర్ఎస్:4,861), (కాంగ్రెస్:2,666), బీజేపీ(791).

- ఏడో రౌండ్.

వెంకటాపూర్, హరిదాస్‌నగర్, పోతురెడ్డిపల్లె, సర్దాపూర్, పెద్దూరు, చిన్నబోనాల, పెద్దబోనాల(బీఆర్ఎస్:3,457), (కాంగ్రెస్:3,020), (బీజేపీ:736).

- ఎనిమిదో రౌండ్..

ముష్టిపల్లి, రాజీవ్‌నగర్, చంద్రంపేట, రగుడు, సిరిసిల్ల పట్టణం(బీఆర్ఎస్:5,382), (కాంగ్రెస్:2,877), (బీజేపీ:1,211).

- 9, 10, 11, 12 రౌండ్లు..

సిరిసిల్ల మున్సిపల్‌లోని వార్డులు(బీఆర్ఎస్: 17,057), (కాంగ్రెస్:8,753), (బీజేపీ:4,213).

- 13వ రౌండ్.

సిరిసిల్ల, చీర్లవంచ, చింతలఠాణా, తాడూరు, గోపాల్‌రావుపల్లె, లక్ష్మీపూర్, అంకుసాపూర్(బీఆర్ఎస్:3,388), (కాంగ్రెస్:2,665), (బీజేపీ:656).

- 14వ రౌండ్.

తంగళ్లపల్లి, అంకుసాపూర్, మండెపల్లి, ఇందిరమ్మ కాలనీ(బీఆర్ఎస్:4,455), (కాంగ్రెస్:3,281), (బీజేపీ:552).

- 15వ రౌండ్.

ఒబులాపూర్, ఇందిరమ్మకాలనీ, అంకిరెడ్డిపల్లె, రాళ్లపేట, కస్బెకట్కూర్, గండిలచ్చపేట, వేణుగోపాల్‌పూర్, పోత్గల్, గూడూరు(బీఆర్ఎస్:4,315), (కాంగ్రెస్:3,588), (బీజేపీ:720).

- 16వ రౌండ్.

గూడెం, ఆవునూర్, తుర్కపల్లి, కొండాపూర్, బండలింగంపల్లి(బీఆర్ఎస్:3,558), (కాంగ్రెస్: 2,944), (బీజేపీ:932).

- 17వ రౌండ్.

మల్లారెడ్డిపేట, లింగన్నపేట, కొత్తపల్లి, కోళ్లమద్ది, శ్రీగాధ(బీఆర్ఎస్:4,522), (కాంగ్రెస్:3,500), (బీజేపీ:1,089).

- 18వ రౌండ్.

రాజుపేట, ముచ్చర్ల, చిప్పలపల్లి, నామాపూర్, మొర్రాయిపల్లె, చీకోడు, మద్దికుంట, ముస్తాబాద్(బీఆర్ఎస్:3,574), (కాంగ్రెస్:4,124), (బీజేపీ:913).

- 19వ రౌండ్.

ముస్తాబాద్, మోహినికుంట, బందనకల్, వెంకట్రావుపల్లి(బీఆర్ఎస్:4,072), (కాంగ్రెస్:3,385), (బీజేపీ:954).

- 20వ రౌండ్.

బట్టువానితాళ్లు, తెర్లుమద్ది, జిల్లెల్ల, సారంపల్లి, దేశాయిపల్లె, బద్దెనపల్లి, రామన్నపల్లె, బస్వాపూర్ (బీఆర్ఎస్:3,964), (కాంగ్రెస్:3,595), (బీజేపీ :493).

- 21వ రౌండ్.

బాలమల్లుపల్లె, నేరెళ్ల, చిన్నలింగాపూర్, రామచంద్రాపూర్, నర్సింహులపల్లె(బీఆర్ఎస్:1,300), (కాంగ్రెస్:1,517), (బీజేపీ:165).

పోస్టల్ బ్యాలెట్‌లో: (బీఆర్ఎస్:483), (కాంగ్రెస్:641), (బీజేపీ:144).

మొత్తం ఓట్లు: (బీఆర్ఎస్:89,244), (కాంగ్రెస్:59,557), (బీజేపీ:18,328).

- మెజార్టీ: 29,687.

ఓట్ల లెక్కింపు మొదలైన అరగంట నుంచి ఫలితాలు వెంటవెంటనే వెల్లడయ్యాయి. ఈవీఎంలను నొక్కగానే ఫలితాలు స్పష్టంగా బయటికి వచ్చాయి. ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకల్లా ఎన్నికల ఫలితాలు పూర్తిగా వెలువడ్డాయి.

మహేందర్‌రెడ్డి స్వగ్రామంలో ఆధిక్యం

- ముస్తాబాద్‌లోనూ కాంగ్రెస్‌కే..

ముస్తాబాద్(సిరిసిల్ల): సిరిసిల్ల అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్‌రెడ్డి స్వగ్రామం ముస్తాబాద్ మండలం నామాపూర్‌లో ఆధిక్యాన్ని మరోసారి చాటుకున్నారు. నామాపూర్‌లో మహేందర్‌రెడ్డికి 1654 ఓట్లు రాగా, కేటీఆర్‌కు 500 ఓట్లు వచ్చాయి. ఇక్కడ మహేందర్‌రెడ్డి 1,154 ఓట్ల ఆధిక్యాన్ని దక్కించుకున్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోనూ మహేందర్‌రెడ్డి ఆధిక్యాన్ని సాధించారు. కేటీఆర్‌కు 2,052 ఓట్లు రాగా, మహేందర్‌రెడ్డికి 2,473 ఓట్లు వచ్చాయి. మొత్తంగా పట్టణంలో 421 ఓట్ల ఆధిక్యతను కాంగ్రెస్ చాటింది. ఇప్పటికే ఎంపీటీసీ ఎన్నికలలో కాంగ్రెస్ ఆధిక్యతను సాధించగా.. మరోసారి ఈ ఎన్నికల్లో లీడ్ సాధించింది. కొండాపూర్‌లో మహేందర్‌రెడ్డికి 707 ఓట్లు రాగా, కేటీఆర్‌కు 688 ఓట్లు వచ్చాయి. ఇక్కడ 19 ఓట్ల ఆధిక్యాన్ని కేకే సాధించారు. మొర్రాపూర్‌లో 10 ఓట్ల ఆధిక్యాన్ని సాధించారు. మొత్తంగా కేటీఆర్‌కు 12,416 ఓట్లు రాగా, మహేందర్‌రెడ్డికి 11,361 ఓట్లు వచ్చాయి. 1,055 లీడ్‌ను కేటీఆర్ సాధించారు.

మహిళలకు నో చాన్స్

- ప్రధాన పార్టీల నుంచి బరిలో ఐదుగురు
- అసెంబ్లీలో అడుగుపెట్టే అవకాశం ఒక్కరికీ దక్కలేదు

సాక్షి, పెద్దపల్లి: ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఈసారి అసెంబ్లీలో అడుగుపెట్టి 'అధ్యక్షా' అని పిలవాలనుకున్న మహిళా ఎమ్మెల్యే అభ్యర్థులకు నిరాశే మిగిలింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 14,96,023 మంది మహిళా ఓటర్లు ఉండగా, బీజేపీ నలుగురికి, బీఎస్పీ ఒకరికి ఈ ఎన్నికల్లో పోటీచేసేందుకు అవకాశం కల్పించాయి. బీజేపీ రామగుండం అభ్యర్థిగా కందుల సంధ్యారాణి, సిరిసిల్ల నుంచి రాణిరుద్రమ, జగిత్యాల నుంచి భోగ శ్రావణి, చొప్పదండి నుంచి బోడిగె శోభ, పెద్దపల్లి బీఎస్పీ అభ్యర్థిగా దాసరి ఉష బరిలో నిలిచారు. వీరిలో భోగ శ్రావణి ప్రత్యర్థి పార్టీలకు దీటుగా ఓట్లు సాధించగా, మిగిలిన అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతయ్యాయి.

ఆది శ్రీనివాస్‌కు ఘన స్వాగతం



ఆదికి స్వాగతం పలుకుతున్న మహిళలు



కోడె మొక్కు చెల్లించుకుంటున్న ఆది శ్రీనివాస్

తంగళ్లపల్లి(సిరిసిల్ల)/వేములవాడ: వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆది శ్రీనివాస్‌కు ఆదివారం కౌంటింగ్ కేంద్రంలో నుంచి బయటకు వచ్చిన తరువాత ఇందిరమ్మకాలనీ గ్రామ మహిళలు ఘన స్వాగతం పలికారు. ఆది విజయం సాధించారని తెలియగానే కౌంటింగ్ కేంద్రానికి పక్కనే ఉన్న ఇందిరమ్మకాలనీలో సంబరాలు జరిపారు. డీజే ఏర్పాటు చేసి కాంగ్రెస్ పాటలకు నృత్యాలు చేశారు. గెలుపు పత్రాన్ని తీసుకొని వేములవాడ బయలుదేరిన ఆది శ్రీనివాస్ మహిళల వద్ద ఆగి వారితో మాట్లాడారు. మహిళలు ఆదికి వీర తిలకం దిద్ది మంగళహారతి పట్టి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి గడ్డం మధుకర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రాజన్నకు మొక్కు..

వేములవాడ రాజన్నకు ఆది శ్రీనివాస్ కోడె మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజన్న గుడిని, వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా మార్చుతానన్నారు. మూల వాగు సుందరీకరణ, పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని అన్నారు.

నైతిక విజయం నాదే..

- కె.కె.మహేందర్‌రెడ్డి, సిరిసిల్ల కాంగ్రెస్ అభ్యర్థి



ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియాతో మాట్లాడుతున్న కె.కె.మహేందర్‌రెడ్డి

సిరిసిల్ల: సిరిసిల్ల నియోజకవర్గంలో నైతిక విజయం తనదేనని కాంగ్రెస్ అభ్యర్థి కె.కె.మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సిరిసిల్ల ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. 2009లో కేవలం 171 ఓట్ల మెజార్టీతో గెలిచిన కేటీఆర్ ఇప్పటి ఎన్నికల్లో 29వేల మెజార్టీ సాధించినా.. నైతికంగా ఓడిపోయినట్లేనన్నారు. ఎన్నికల్లో 'చుక్క మందు పంచను.. ఒక్క పైసా ఇవ్వను' అని బీరాలు పలికిన కేటీఆర్ అధికార, ధనబలంతో విచ్చలవిడిగా డబ్బులు వెదజల్లారని, మద్యం పారించారని ఆరోపించారు. కేటీఆర్ సిరిసిల్ల ప్రాంతంలో ల్యాండు, సాండు మాఫియాలను అడ్డం పెట్టుకుని ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు మార్పును కోరుకున్నారని, కాంగ్రెస్ పార్టీని గెలిపించడం సంతోషంగా ఉందన్నారు. సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధికి అందుబాటులో ఉండి సేవచేస్తానని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని అరాచకశక్తుల ఆటలు కట్టిస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు జాల్గం ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ విజయోత్సవం



సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవం

సిరిసిల్లటౌన్: సిరిసిల్లలో కాంగ్రెస్ విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి కే.కే.మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీలు చేపట్టారు. గాంధీచౌక్‌లో బాణసంచాలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పాలనను కోరారని, వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా పాలన సాగుతుందన్నారు. పట్టణాధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, ముఖ్య నాయకులు నాగుల సత్యనారాయణగౌడ్, ఆకునూరి బాలరాజు, గడ్డం నర్సయ్య, కడిమేని చక్రధర్‌రెడ్డి, వైద్య శివప్రసాద్, మ్యాన ప్రసాద్, కాముని వనిత, వెల్ముల స్వరూప, ఆడెపు చంద్రకళ, మడుపు శ్రీదేవి, కల్లూరి చందన, సామల దేవదాసు, వెంకటరమణ పాల్గొన్నారు.

బోసిపోయిన బీఆర్ఎస్ కార్యాలయం

- ఎమ్మెల్యేగా గెలిచిన కేటీఆర్
- సంబరాలు జరుపుకోని గులాబీ శ్రేణులు



మూసి ఉన్న తంగళ్లపల్లి బీఆర్ఎస్ కార్యాలయం

తంగళ్లపల్లి(సిరిసిల్ల): సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా కేటీఆర్ విజయం సాధించినా.. రాష్ట్రవ్యాప్తంగా తక్కువగా సీట్లు గెలిచి ప్రభుత్వ ఏర్పాటుకు సాధ్యం కాకపోవడంతో గులాబీ శ్రేణుల్లో నిరాశ నెలకొంది. దీంతో కేటీఆర్ గెలుపునకు సంకేతంగా ఎటువంటి సంబరాలు జరపలేదు. బద్దెనపల్లిలో కౌంటింగ్ కేంద్రం వద్ద ఉదయం గులాబీ శ్రేణుల హడావుడి కనిపించింది. కానీ సాయంత్రానికి నిర్మానుష్యంగా మారింది. కేటీఆర్ తన సమీప ప్రత్యర్థి కేకే మహేందర్‌రెడ్డిపై 29,687 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అయినా పార్టీ శ్రేణుల్లో ఆ సంతోషం కనిపించలేదు. ఇదే సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్‌రెడ్డి ఓటమిపాలవడంతో కాంగ్రెస్ శ్రేణులు సైతం నిరాశలోనే ఉండిపోయాయి.

సత్తా చాటని స్వతంత్రులు

- ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపని అభ్యర్థులు
- ముగ్గురు మినహా అందరి డిపాజిట్లు గల్లంతు
- సొంత ఊర్లో నెగ్గిన కె.కె.మహేందర్‌రెడ్డి



కె.కె.మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి

సిరిసిల్ల: సిరిసిల్ల ఎన్నికల బరిలో 21 మంది అభ్యర్థులు పోటీ చేయగా.. ప్రధాన పార్టీల అభ్యర్థులు మినహా ఎవరూ పెద్దగా ఓట్లు సాధించలేదు. సిరిసిల్లలో అధికార బీఆర్ఎస్ అభ్యర్థి కేటీఆర్ 29,687 ఓట్ల మెజార్టీతో గెలవగా.. కాంగ్రెస్ అభ్యర్థికి 59,557 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి రాణిరుద్రమరెడ్డికి 18,328 ఓట్లు వచ్చాయి. ఈ ముగ్గురికి మాత్రమే డిపాజిట్లు దక్కాయి. బీఎస్పీ అభ్యర్థి పిట్టల భూమేశ్‌కు 7,585 ఓట్లు రాగా.. మిగతా 18 మంది అభ్యర్థుల డిపాజిట్ గల్లంతయింది. పోలయిన ఓట్లలో ఆరోవంతు ఓట్లు వస్తే డిపాజిట్ దక్కుతుంది. కానీ ఎవరికి ఆ మేరకు ఓట్లు రాకపోవడంతో అందరి డిపాజిట్లు గల్లంతయ్యాయి. సిరిసిల్ల బరిలో నిలిచిన వారిలో కేసుగంటి పరమేశ్వరికి 333 ఓట్లు, కొండ రవికాంత్‌కు 1,526, దోసల చంద్రంకు 121, డి.దేవయ్యకు 136, పత్తిపాక సురేశ్‌కు 1,166, రాగుల రాములుకు 408, లగిశెట్టి శ్రీనివాస్‌కు 2,568, అన్నారం సాయికుమార్‌కు 342, కృష్ణ దొనికెనికు 750, కొండూరి బాలలింగంకు 766, గొటె గణేశ్‌కు 1,752, జె.మధుకు 1,983, తాటిపాముల శ్రీనివాస్‌కు 183, నక్క హరీశ్‌కు 440, బుసాపురం ప్రవీణ్‌కు 157, రిక్కమల్ల మనోజ్‌కుమార్‌కు 178, నోటాకు 842 ఓట్లు వచ్చాయి. సిరిసిల్ల నియోజకవర్గంలో మొత్తం 1,88,740 ఓట్లు చెల్లుబాటు అయ్యాయి.

కె.కె.మహేందర్‌రెడ్డికి మాత్రమే..

సిరిసిల్లలో పోటీ చేసిన ప్రధాన పార్టీ అభ్యర్థుల్లో కె.కె.మహేందర్‌రెడ్డికి మాత్రమే ఈ నియోజకవర్గంలో ఓటు హక్కుంది. మిగతా ముగ్గురికి సిరిసిల్ల ప్రాంతంలో ఓటు హక్కు లేదు. కాంగ్రెస్ అభ్యర్థి కె.కె.మహేందర్‌రెడ్డి సొంత ఊరు ముస్తాబాద్ మండలం నామాపూర్‌లో మిగతా అభ్యర్థుల కంటే మహేందర్‌రెడ్డి ఎక్కువ ఓట్లు సాధించారు. నామాపూర్‌లో మూడు పోలింగ్ స్టేషన్లు ఉండగా.. కె.కె.మహేందర్‌రెడ్డికి 1,654 ఓట్లు వచ్చాయి. కేటీఆర్‌కు 500, బీజేపీ అభ్యర్థి రాణిరుద్రమరెడ్డికి 108, బీఎస్పీ అభ్యర్థి పిట్టల భూమేశ్‌కు 69 ఓట్లు వచ్చాయి. ఈ లెక్కన మహేందర్‌రెడ్డి సొంత ఊర్లో గెలిచారు. సిరిసిల్ల ఎన్నికల బరిలో నిలిచిన స్వతంత్ర అభ్యర్థులు వారివారి సొంత ఊర్లో పెద్దగా ప్రభావం చూపే ఓట్లు సాధించలేదు. ఎన్నికల్లో పోటీకి వారు డిపాజిట్ చేసిన రూ.10వేలు గల్లంతయ్యాయి.

ప్రభావం చూపని పద్మశాలి నేతలు

పద్మశాలి ఆత్మగౌరవం పేరుతో ఈ ఎన్నికల్లో పోటీ చేసిన ఇద్దరు పద్మశాలి నేతలు ఓట్లు సాధించడంలో వెనకబడ్డారు. ఎన్నికలే లక్ష్యంగా ఏడాది కాలంగా సిరిసిల్లలో అనేక సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన యువ నేత పత్తిపాక సురేశ్ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున సింహం గుర్తుపై పోటీ చేసి 1,166 ఓట్లు మాత్రమే సాధించారు. నిజానికి పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం పేరిట వెయ్యి మందితో సభ నిర్వహించిన సురేశ్.. ఎన్నికల్లో మాత్రం సామాజిక ప్రభావాన్ని చూపలేకపోయారు. సురేశ్ ఈ ఎన్నికల్లో భారీఎత్తున డబ్బులు ఖర్చు చేసినట్లు సమాచారం. బీజేపీ టికెట్ ఆశించి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మరో పద్మశాలి సామాజిక వర్గం నేత లగిశెట్టి శ్రీనివాస్ సైతం బ్యాట్ గుర్తుతో బరిలో దిగి 2,568 ఓట్లు సాధించారు. గతంలో సిరిసిల్ల పట్టణ సెస్ డైరెక్టర్‌గా, వైస్ చైర్మన్‌గా, సామాజిక సేవకుడిగా పని చేసిన లగిశెట్టి శ్రీనివాస్ ఎన్నికల్లో పెద్దగా ప్రభావం చూపలేదు. సిరిసిల్లలో ఈ ఇద్దరు నేతలు భారీగా పద్మశాలి ఓట్లను చీల్చుతారని భావించారు. ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే స్థాయిలో ఓట్లు సాధించలేకపోయారు.

నోటాకే ఎక్కువ ఓట్లు వచ్చినయ్

తంగళ్లపల్లి(సిరిసిల్ల): జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ రెండు నియోజకవర్గాలకు జరిగిన ఓట్ల లెక్కింపులో కొందరు అభ్యర్థులకు నోటా కంటే తక్కువ ఓట్లు రావడం విశేషం. సిరిసిల్ల నియోజకవర్గంలో 22 మంది అభ్యర్థులు పోటీపడగా.. వారిలో 12 మందికి నోటా కంటే తక్కువ ఓట్లు పోలయ్యాయి. సిరిసిల్లలో నోటాకు 842 ఓట్లు రాగా అభ్యర్థులు కాసుగంటి పరమేశ్వరి 333, దూస చంద్రం 12, డి.దేవయ్య 136, రాగుల రాములు 408, రెడ్డిమల్ల శ్రీనివాస్ 375, అన్నారం సాయికుమార్ 342, కృష్ణ దోకినేని 750, కోడూరి బాలలింగం 766, తాటిపాముల శ్రీనివాస్ 183, నక్క హరీశ్‌కు 440 ఓట్లు వచ్చాయి.

వేములవాడలోనూ అంతే..

వేములవాడ నియోజకవర్గ బరిలో 18 మంది ఉండగా.. పది మందికి నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. వేములవాడ నియోజకవర్గంలో నోటాకు 1280 ఓట్లు వచ్చాయి. గడ్డం హరీశ్ 375, గుగ్గిళ్ల రవిగౌడ్ 247, జక్కని భూపతి 139, రమేశ్‌బాబు అజ్మీర 232, రవి నాయిని 611, అంగూరి రంజిత్ 429, కట్కూరి అనూస్ 503, గుడిసె మోహన్ 1,266, పుప్పల మోహన్ 419, మెరుపుల రాకేశ్ 1200 ఓట్లు సాధించారు.

బావిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్‌లోని మూల వాగు ఒడ్డున ఉన్న బావిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహమున్నట్లు స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. రాత్రి కావడంతో పూర్తి వివరాలు తెలియరాలేదని తెలిపారు.

అందరి చూపు.. మీడియా సెంటర్ వైపు

- పెద్ద డిజిటల్ స్క్రీన్‌పై ఎన్నికల ఫలితాలు



మీడియా సెంటర్‌లో పాత్రికేయులు

సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఎన్నికల ఫలితాలను పెద్ద స్క్రీన్‌పై వీక్షిస్తూ.. సిరిసిల్ల, వేములవాడ ఎన్నికల ఫలితాలను నమోదు చేసుకున్నారు. ఓట్ల లెక్కింపు విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, ఇతర అధికారులు సైతం మీడియా సెంటర్‌లోని పెద్ద స్క్రీన్‌ను చూస్తూ.. రాష్ట్ర స్థాయి, ఐదు రాష్ట్రాల్లోని ఎన్నికల ఫలితాలను వీక్షించారు. డీపీఆర్వో మామిండ్ల దశరథం ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి మీడియా ప్రతినిధులను దశలవారీగా అధికారుల అనుమతితో తీసుకెళ్లారు. ఎన్నికల ఫలితాలను రౌండ్లవారీగా డీపీఆర్వో సిబ్బంది అందించారు. మీడియా సెంటర్‌లోని బిగ్ స్క్రీన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

రౌండ్ రౌండ్‌కూ మెజార్టీయే..

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు తొలి రౌండ్ నుంచే బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిపై ఆధిక్యం ప్రదర్శిస్తూ వచ్చారు. గత ఎన్నికల్లో ఉత్కంఠభరితంగా వీరిద్దరి మధ్యే పోటీ జరిగినా.. ఈసారి అందుకు భిన్నంగా కాంగ్రెస్ అభ్యర్థి విజయరమణారావు తొలిరౌండ్ నుంచే దూకుడు ప్రదర్శించారు. 55,108 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. పెద్దపల్లి సిట్టింగ్ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి స్వగ్రామమైన కాసులపల్లిలోనూ కాంగ్రెస్ పార్టీ ఆఖరులో బలప్రదర్శన చూపినా. ఓటింగ్ విషయానికి వచ్చేసరికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి 27ఓట్ల ఆధిక్యం ప్రదర్శించారు.

రౌండ్‌ల వారీగా ఓట్లు

రౌండ్	కాంగ్రెస్	బీఆర్ఎస్
1	5126	2716
2	5234	2922
3	5455	3154
4	5828	3960
5	6497	3597
6	5444	2734
7	5321	2731
8	4964	2628
9	5835	2518
10	5700	3106
11	6350	2897
12	6113	2442
13	6729	2979
14	5849	3763
15	6124	3061
16	5442	3313
17	4749	3189
18	6151	3247
19	5366	2767
20	5966	3639
21	3870	2068
పోస్టల్	775	349